
పశువైద్య గ్రంథమాల - 15 వ పుష్పము.

పశుచికిత్సాసారము



డా. యేజెళ్ల శ్రీరాములు చౌదరి.

పశువైద్య గ్రంథమాల 15 వ పుష్పము

పశుచికిత్సాసారము

గ్రంథకర్త:

"అభినవ సహదేవ" ఆయుర్వేద పశువైద్యాచార్య, వైద్యకళా విభూషణ, పశువైద్యగ్రంథమాల, ఆయుర్వేద పశుచికిత్సాలయ సంస్థాపకులు, ఆంధ్ర జాతీయ పశువైద్య విద్యాపీఠ ప్రెసిడెంటు, ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ గారు,

డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు చౌదరి,

A. V. L. M. & S., A. M. B. & B.S.

అంగలూరు, కృష్ణాజిల్లా.



1937


[సర్వస్వామ్యసంకలితము] [వెల రు 1-0-0.



బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.



విజ్ఞప్తి



నేను సుమారు పదిసంవత్సరములక్రిందట ఆయుర్వేద పశుచికిత్సాలయమును, ఆయుర్వేద పశువైద్యగ్రంథమాలను స్థాపించి అనుభవపూర్వకముగా నప్పుడప్పుడు పశువైద్య గ్రంథముల బ్రకటించుచు వార్తాపత్రికలలో వ్యాసములు వ్రాయుచు నా శక్తికొలది పశుసేవ చేయుచున్న సంగతి తామెల్లరకును దెలిసియే యున్నది. నేను వ్రాసిన గ్రంథములనుబట్టియు, నా యొద్ద తరిబియతయిన వైద్యులద్వారాను, కరపత్రముల మూలకముగను ఆంధ్రదేశమంతటను ఆయుర్వేద పశువైద్యమును వ్యాపింపజేసితిని.

మరియొక ముఖ్యవిషయ మేమన నే నిప్పు డొక ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాలను స్థాపించి గవర్నమెంటువారిచే రిజష్టరు చేయించి యనేకమంది పశువైద్యులను తరిబియతు చేయుచున్నాడను. ఈకళాశాల ప్రభుత్వమువారివలన ద్వరలో రికగ్నైజు కానున్నది.

ప్రస్తుత కాలపరిస్థితులనుబట్టి రైతులకును విద్యార్థులకును తద్వితరులకును అర్థమగునటుల సులభశైలియందు ఇరువది పశువైద్య గ్రంథములను మాపశువైద్య గ్రంథమాలతరఫున

ప్రకటించితిని. మా యాయుర్వేద పశువైద్య గ్రంథమాల యందు వెల్వడిన గ్రంధరాజములం దిదియు నొక్కటి. ఇయ్యది స్వధర్మాభిమానులగు హైందవులకెల్లరకును హస్తభూషణమని చెప్పనగును.

మా యీగ్రంథములపై గవర్నమెంటు వెటరినరీ, అగ్రికల్చరల్, రెవిన్యూ, ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటుల యందలి ప్రముఖులగు నుద్యోగులును, తదితర డిపార్టుమెంటుల వారును జమీందారులును భూస్వాములును మున్నగు వారు పెక్కురు పెక్కు సదభిప్రాయములను నొసంగియున్నారు.

మా యీ గ్రంథముల నాంధ్రలోక మాదరించి ప్రతి పాఠశాలయందును, ప్రతిపుస్తకభాండాగారమందును, కో-ఆపరేటివు సొసైటీలయందును ఉంచి మాపశువైద్య గ్రంథమాల నభివృద్ధికి దెత్తురని విశ్వసించుచున్నారము.

ఇట్లు,

గ్రంథకర్త.



పశు చికిత్సా సారము

పెద్ద రోగము (చీడపార్లు) (Renderpest)

1 దిరిసెన చెక్క రసము అర్ధశేరు, నరమూత్రము అర్ధశేరు కలిపి పెట్టుము.

2 మోదుగపువ్వు 2 తు జొన్నకలి అర్ధశేరు ఉప్పు 1 తు కలిపి త్రాగించ వలెను.

3 వ్యాధిముదిరి బాధ పడుచున్నపుడు పచ్చి పంది పెంట రసము సేరు, మిరియాలు 1 తు కలిపి కాచి ఒకపర్యాయము పెట్టుము.

4 వెల్లుల్లి పాయలు 2 తు వాము 2 తు ఉప్పు 3 తు చింతపండుపులుసు అర్ధశేరు కలిపి త్రాగించ వలెను.

5 జిల్లేడాకురసము 2 తు వెల్లుల్లిపాయలు 2 తు ధనియాలు 2 తు ఆరుదొండవేళ్లు 3 తు ఉప్పు 2 తు జొన్నకలి అర్ధశేరు కలిపి త్రాగించుము.

6 బ్రహ్మజెముడు కాల్చి మసిచేసినపొడి 2 తు ఆవపిండి 1 తు మిరెపకాయలపొడి 1 తు పిప్పళ్ళు 1 తు పసుపు ½ తు మోదుగ పువ్వు 1 తు కలిపి త్రాగించవలెను.

7 ఆవపిండి 1 తు ఉప్పు చేరెడు చింతపండుపులును అర్ధశేరు వాముసరము అర్ధశేరు కలిపి త్రాగించుము.

8 వేపాకు 2 గుప్పెళ్లు, సైంధవ లవణము 1 తు ప్రమాని పసుపు 1 తు నిమ్మకాయ రసము 2 తు కలిపి త్రాగించవలెను.

9 పందికొక్కు రక్తము క్రొవ్వు మాంసము తోక్కి కాచి దినమునకు మూడు పర్యాయములు పెట్టవలెను.

10 నాగజెముడును ముండ్లుతీసి ముక్కలుగా కోసినవి మూడు గుప్పెళ్లు, శొంటి, పిప్పళ్లు, మిరియాలు, తాడికాయలు, కరక్కాయలు, ఉసిరికపప్పు ఒక్కొక్కటి అరతులము వంతు నను, జొన్నకలి అర్ధసేరు చింతపండుపులుసు అర్ధసేరు, వాముసము అర్ధశేరు కలిపి త్రాగించవలెను.

11 నువ్వులనూనె అర్ధశేరు, ఇప్పపువ్వు 2 తు కలిపి త్రాగించవలెను.

12 తవాక్షరి 2 తు, వెదురాకు 2 గుప్పెళ్లు, శొంటి 2 తు, దానిమ్మచిగుళ్లు గుప్పెడు, పెరుగు సేరు కలిపి త్రాగించవలెను.

13 వెదురాకు, నేలవేము, అడ్డసరపువేళ్లు, నల్లేరువేళ్ళు, తెల్లావాలు, ఉప్పు సమానభాగములుగా జేర్చి కలితో మూడు గొట్టములు పెట్టవలెను.

14 ఎలుగుబంటి నెత్తురు, పందినెత్తురు కలిపి పెట్టుము.

15 చేదుబీరాకు, మిరియాలు నూరి కలితో పెట్టవలెను.

16 దేవదారుచెక్క, మంచినూనె, ఆవనూనె, మోదుగపువ్వు సమానభాగములు కాచి మూడుగొట్టములు పెట్టవలెను.

17 తాటికల్లు, నూనె కలిపి పెట్టుము.

18 అడవిగుమ్మడు చెక్క, మిరియాలు, ఉప్పు, కలి నీరు కలిపి పూటకు మూడుగొట్టముల వంతున పెట్టవలెను.

19 శొంటి, వాము, నానువారిపాలు, మోదుగపువ్వు సమాన భాగములు తీసికొని కలితో పెట్టవలెను.

20 సీమసున్నము 2½ తు, కపిరి 2½ తు, మాచికాయ 1 తు, కలినీరు సేరు కలిపి త్రాగించుము.

—♦ దొమ్మలు (Anthrax) ♦—

1 కరక్కాయలు, ఉసరికపప్పు, సొంటి, పిప్పళ్లు, మిరియాలు, ఒక్కొకటి 2తులముల పొడిని తీసికొని సేరు చింత పండురసములోగాని, గేదెపేడరసములోగాని కలిపి కాచి వడ పోసి త్రాగించవలెను.

2 ఎలుగుబంటిరక్తము 1½ తు ఉప్పు 2 తు సొంటి 2 తు కరిదూపము 1½ తు అర్ధసేరు మేకపంచితములో కలిపి పెట్టవలెను.

3 సొంటి, పిప్పళ్లు, మిరియాలు 2 తు వంతునను, పసుపు 1 తు దిరిసెనాకుపసరు అర్ధసేరు, మేకపంచితము అర్ధ సేరు కలిపి రెండుగొట్టములవంతున మూడుపర్యాయము లిచ్చిన తగ్గును.

4 వెల్లుల్లిపాయలు 3 తు పసుపు 2 తు ఉప్పు 8 తు తెల్లతుమ్మచెక్కరసము సేరు కలిపి కాచి అర్ధసేరు మేకమూత్ర ములో కలిపి రెండుపర్యాయము లీయవలెను.

5 ఇంగువ 6 తు మ్రానుపసుపు 4 తు ఉప్పుచేరెడు, తమలపాకులునూరు నిమ్మకాయంత ఉండలుచేసి జామున కొకటివంతున ఈయవలెను.

6 కరక్కాయలు, తాడికాయలు, ఉసిరికపప్పు సమాన భాగములును, చేకొణితాకుపసరు అర్ధసేరు, మేకపంచితము అర్ధసేరు కలిపి రెండుపర్యాయములు ఈయవలెను.

7 మూడుడ్రాముల సారాయిలో 2 తులముల గజ పిప్పళ్లుకలిపి త్రాగించుము.

8 ఉప్పు 8 తు, వావిలాకుపసరు అర్ధసేరు, మిరియాలు 1 తు కలిపి త్రాగించుము.

9 ఆవుపంచితము మానెడు, వ్యాధియొక్క ఎక్కువ తక్కువలనుబట్టి సోలెడు పోయుము.

10 సొంటి, పిప్పళ్లు, మిరియాలు, ఉసిరికపప్పు సమాన భాగములును, వెల్లుల్లిపాయలు 4 తు కారము 4 తు మునగ చెక్కరసము సేరు కలిపి నాలిదొమ్మకు పెట్టిన తగ్గును.

11 కొర్రగంజిలో పసుపు మిరియాలు నేలవేముకలిపి గడియ కొకగొట్టమువంతున పెట్టవలెను.

12 నేరేడుఆకుపసరులో ఉప్పుకలిపి పెట్టుము.

13 వావిలాకుపసరుగాని బందేడు ఆకు పసరు గాని పెట్టవలెను.

14 కరిదూపము, రాతిసున్నము కలితో కలిపి మూడు గొట్టములు పెట్టిన నెరెడిదొమ్మ తగ్గును.

15 దిరిసెనచెక్కరసము, ఆవుపాలు,జొన్నకలి ఉదయ సాయంకాలములందు పూటకు గొట్టమువంతున పెట్టిన తగ్గును.

—• నెరెడిదొమ్మ (Anthrax) •—

1 వ్రిక్కటెముకలు గొడ్డలిచే బాగుగా కొట్టినతగ్గును.

2 కొర్రపిండి మెత్తగానూరి కరిదూపము నువ్వుల నూనె కలిపి ముక్కులలో పిండి తరువాత వెదురాకుపసరు దినమునకు మూడుగొట్టములు పెట్టిన తగ్గును.

3 కరిదూపము 1 తులము, రాతిసున్నం 1½ తు, సేరున్నర కలితో కలిపి పెట్టుము.

4 దిరిసెన చెక్కరసము, ఆవుపాలు, జొన్నకలి సమాన భాగములుగా కలిపి ఉదయ సాయంకాలములందు పెట్టవలెను.

5 వాము 4 తు, కరిదూపము 1 తు, ఆముదపు వేళ్ల చెక్కరసం అర్థసేరు కలి సేరు కలిపి తాగించవలెను.

6 పులుకలి సేరు, పాలు అర్థసేరు, ఉప్పు గిద్దెడు, కరిదూపము అరతులం కలిపి పూటకు మూడుగొట్టములు పెట్టుము.

7 బ్రహ్మజెముడుకాల్చినమసి గుప్పెడు కొర్రపిండి 3 గుప్పెళ్ళు పాలు అర్థసేరు కలిపి పూటకు మూడుగొట్టములు పెట్టుము.

8 తమలపాకులు పూటకు నూరువంతున తినిపించిన తగ్గును.

9 దిరిసెనపాకు పసరు సేరు, జొన్నకలి సేరు, ఆవుపాలు అర్థసేరు త్రిఫలముల చూర్ణము 3 తులములు కలిపి పూటకు రెండు గొట్టములు పెట్టవలెను.

10 ఆముదపుపప్పు, వాము, వావింటవేళ్ళు, జిల్లేడు పువ్వులు, సున్నము, కరిదూపము, గుంటకలగరఆకు, వెల్లుల్లి పాయలు, ఆవాలు, వేపవిత్తులు, తక్కేడువేళ్లు, మోడి, పిప్పళ్ళు, మిరియాలు, సొంటి, ఇంగువ సమానభాగములుగా రోటమర్దించి కోడిగుడ్డంత మాత్రిలుచేసి పూటకొకటి వం తున మప్పది పూటలుపెట్టిన తగ్గును.

11 దిరిసెనచెక్క పొడి, నేలవేము, తురకవేప, బ్రహ్మ దండి వేళ్లు, నూరిగాని, కషాయము కాచిగాని త్రాగించ వలెను.

12 నేరేడుచెక్కరసము సేరు, సున్నము 2 తు, కరి దూపము 1 తు, కలి సేరు కలిపి త్రాగించవలెను.

13 ఉలవపిండి, తాటిబెల్లము సమాన భాగములు కలిపి పెట్టిన తగ్గును.

14 వెదురాకు, దిరిసెనవేళ్ళచెక్క, నేలవేము, త్రిక టుకములు, వావింటచెట్టుసమూలం కషాయము పెట్టి పూటకు మూడు గొట్టములుపెట్టిన తగ్గును.

—• వాతములు (Rheumation) •—

1 దుష్టుపాకుపసరు సోలెడు, కలిసీరుసేరు కలిపి పెట్ట వలెను.

2 వెంపలివేళ్ల రసము కలిసీరు కలిపి పదిదినములు పెట్టిన తగ్గును.

3 వాతముచే కాళ్ళు వాచియున్నయెడల వావిలి, తంగేడు, బారెజ, దిరిసెన, నింబ ఆకులపసర్లు చు, నేయిమా • నెడు

ఆముదమునూనె మానెడు కలిపి కాచి సగము శరీరమునకు రుద్ది తక్కినది లోపలికిత్రాగించిన యెడల వాతముతగ్గి వాపులు పోవును.

4 తమలపాకులు 100, ఇంగువ 1 తు, కలిపి దినమున కొక పర్యాయము వంతున పెట్టవలెను.

5 పసుపును కలితో కలిపి పెట్టిన తగ్గును.

6 నల్లేరు, ఇంగువ, వెల్లుల్లిపాయలు, ఆముదపు వేళ్ళు చెక్క కలిపి కలితో పెట్టిన ఎటువంటి వాతములైనను హరించును.

7 వావిలి, తక్కేడు, దుష్టుపాకు, దిరిసెన వేళ్ళు, తెల్ల బూరిజచెక్క, తమలపాకులు, మోడి, ఇంగువ, తంగేడు, జిల్లేడుపువ్వులు, గన్నేరు వేళ్ళు, నల్లేరు, వాము, చేకొణితి వేళ్ళు, కాకరాకు సమానభాగములు రోటిలో వేసి దంచి ముద్దలుచేసి ఆముదముతో కలిపి పెట్టిన తగ్గును.

8 చేకొణితి ఆకురసము, పసుపు, ఇంగువ, వెల్లుల్లి, ఆముదము కలిపి పూట కొక గొట్టము వంతున పెట్టిన తగ్గును.

9 పత్తియాకురసము, ప్రచ్చాకురసము, వావిలాకు రసము, అడ్డసరపాకురసము, సంపెంగాకురసము, తక్కెడాకు రసము, చింతాకురసము, పల్లేరురసము, తురకవేపాకురసము, దిరిసెనాకురసము, మారేడుపండ్ల ఊట, మేడిచెక్కరసము, నూనె, ఆముదము సమానముగ తీసి మిరియాలపొడి కలిపి పాకముగాచేసి పూటకు పావుసేరు పెట్టిన ఎటువంటి వాతములైనను తగ్గును.

—♦ జంబుకవాతము ♦—

1 పసుపు 6 తులములు, తామరదుంప 1 వీసె, బెండ వేళ్లు 2 గుప్పెళ్లు, పంచదార అరవీసె కలిపి 2 సేర్ల పందినేతితో పాకముగావండి వెలగకాయంత తీసికొని అర్ధశేరు గొఱ్ఱె పాలలో కలిపి 15 దినములుపెట్టుము.

2 నిమ్మకాయంత రాతిసున్నము, పిప్పళ్లు 1 తులము కలిపి ఉదయసాయంకాలములయందు 10 దినములుపెట్టుము.

3 పసుపు 1 తులము, శొంఠి 2 తులములు, నీరుల్లి పాయలు 5, పులుమజ్జిగ అర్ధశేరు కలిపి త్రాగించుము.

4 నాగులాకు 4 వీసెలు, తక్కోడాకు 2 వీసెలు, గోంగూర 3 వీసెలు, మంచినూనె 1 వీసెడు కలిపి ముద్దజేసి రేప్రూమాప్రూ మందువచ్చువరకు పెట్టుము.

5 పచ్చిగోంగూర మణుగు, శొంఠి 10 తులములు, మిరియాలు 6 తులములు, ఉసిరికపప్పు 7 తులములు కలిపి త్రొక్కి ఒక బానలోవేసి పెంటపోగుగోతిలోవేసి కప్పియుంచి వారముదినములైన తర్వాత తీసి దినమున కొకవెలగకాయ యంత ముద్దజేసిపెట్టిన తగ్గును.

6 కలబందగుజ్జు అర్ధశేరునవటాకు, ఉలవపిండి అర సోలెడు, నీరుల్లిపాయలు నవాశేరు, కలిపి త్రొక్కి వారము దినములు పెట్టుము.

7 తంగేడుచిగుళ్లు 2 గుప్పెళ్లు, నేగుర్తాకు గుప్పెడు, నీరుల్లిపాయలు 6, గోంగూర 3 గుప్పెళ్లు, పందినెత్తురు అర్ధ శేరుకలిపి పెట్టుము.

8 నేలతంగేడుఆకుపసరు అర్ధశేరు, పసుపు 1 తులము, పులుకలి అర్ధశేరు కలిపి త్రాగించవలెను.

తీట వాతము —

1 కలిసీరు అర్ధశేరు బూరుగబంక 4 తులములు నువ్వుపువ్వులు నాలుగుగుప్పిళ్లు కలిపి పెట్టుము.

2 కలిసీరు అర్ధశేరు ఉప్పు చేరెడు వెంపలి ఆకు పసరు అర్ధశేరు కలిపి పెట్టిన తగ్గును.

3 రాతి సున్నము 4 తులములు అరటిఆకులమసి 2 తులములు మోదుగాకు మసి 2½ తులములు మైలతుత్తము 1 తులము కాజాకుపసరు పావుశేరు ఆముదము పావుశేరు కలిపి నాలుగైదు పూటలు పెట్టుము.

4 గాడిదగడపాకుపసరు అర్ధశేరు రాతిసున్నము గుప్పెడు నువ్వులనూనె పావుశేరు కలిపి రాయుము.

5 మూరొ్కండాకుపసరు పావుశేరు గంధకము 1 తులము కలిపి రాయుము.

6 గోరింటాకుపసరు పావుశేరు పటిక పొడి 1 తులము పొగాకు రసము పావుశేరు కలిపి రాయుము.

7 కొబ్బరిచిప్పలు కాల్చి మసిజేసి ఆముదములో కలిపి రాయుడు.

8 ఆవాలు ½ తులము శొంఠి ½ తులము హారతికర్పూరము: ½ తులము గొలిమిడాకుపసరుతో కలిపి చెవిలో పోయుము.

పరా :— వాతరోగములు వాని రోగనిదానములు చికిత్సలు వ్రాతలు విపులముగా తెలిసికొనవలెననిన, నాచే రచింపబడిన అనుభవ పశువైద్య చింతామణి చూడుము.

—♦ జ్వరము (Fever) ♦—

1 దుష్టపుతీగె పలుపువలెచుట్టి మెడలోవేయుము.

2 సారాయి 2 డ్రాములు, దుష్టపాకుపసరు పావుసేరు కలిపి త్రాగించుము.

3 అర్ధసేరు మేకపాలలో పసుపు 1 తులము కలిపి త్రాగించుము.

4 అర్ధసేరు తిప్పతీగెరసములో పావుసేరు వాముర సము కలిపి త్రాగించుము.

5 నువ్వులనూనె తిప్పతీగెరసము సమానభాగములు కలిపి శరీరమునకు రుద్దుము.

6 ఖర్జూరకాయలు నీటిలో నానవేసి అప్పుడప్పుడు త్రాగించుచుండుము.

7 తిప్పతీగెరసము లోపలికి త్రాగించి తీగెను పలుపుగాచుట్టి మెడలోవేసి, ఆకురసము నూనెలోకలిపి కాళ్లకు రాయుము.

8 దుష్టపాకు మిరియాలు కలిపి రసముతీసి ముక్కురంధ్రములలో పోయుము.

9 దుష్టపాకుపసరు వూట కొకగొట్టముపెట్టి బూడిదగాని విభూతిగాని రుద్దుము.

—♦ గాళ్లు (Foot and mouth disease) ♦—

1 గాలికుంటుతగిలినపశువు ముక్కురంధ్రములో జిల్లేః చిగుళ్లు నూరిపెట్టుము.

2 సూరేకారము 1 తు, మజ్జిగ అర్ధశేరు కలిపి రెం: దినములు త్రాగించుము.

3 వండిన పెసరపప్పు అర్ధశేరు, వేలపిండి రెం: గుప్పిళ్లు, నెయ్యి పావుశేరు కలిపి త్రాగించుము.

4 చోడిజావ అర్ధశేరు, మజ్జిగ అర్ధశేరుకలిపి త్రాగించుము.

5 రావిచెక్క, తుమ్మచెక్క కషాయము నోటిపుండ్ల పట్టించుచుండుము.

6 నీరుల్లిపాయలు 5, పసుపు 1 తులం, పెసరపప్పు వుడికించినది అర్ధశేరు కలిపి తినిపించుము.

7 జిల్లేడుకొనలు ముక్కురంధ్రములలో అప్పుడప్పు పెట్టుము.

8 జొన్న పెసలు పులగముగావండి నూనెలోకలి పెట్టుము. పురుగులు పడిన పుండ్లకు నేయిరాచిన తగ్గును.

9 పెసరపప్పు వేలపిండి నూనె కలిపి పూటకొకము పెట్టుము.

10 పెసరకట్టు, గానుగపిండి కలిపి పెట్టుము.

11 తమిదెజావలో నూనెకలిపి పెట్టుచు పుండ్లకు సీర రసము రాయుము.

12 నీరుల్లిపాయలు, జొన్నఅన్నము పెసరపప్పు పెనుపు కలిపి పెట్టుము.

—♦ నాలుకకు సంభవించు వ్యాధులు ♦—

1 నాలుక వాపునకు, పూతకు తురకవేప బెరడు నూరి సమానముగ కవిరి కలిపి నాలుకకు అప్పుడప్పుడు రాయుచుండుము.

2 కవిరి, సూరేకారము నూరి పట్టించుము.

3 పటిక, మాచికాయ నూరి పట్టించుము.

4 రేలఆకుపసరును రాయుము.

5 తుమ్మచిగుళ్ళు, కవిరి కలిపిరాయుము.

6 వెలిగారమును తేనెతో కలిపి రాయుము.

—♦ కడుపు నొప్పి (Colic) ♦—

1 వామురసము అర్థశేరు ఉప్పు చేరెడు కలిపి త్రాగించుము.

2 చేరెడుఉప్పు సేరు గోరువెచ్చనినీటిలో కలిపి పెట్టుము.

3 గచ్చాకురసము అర్థశేరు బియ్యపుకలి అర్థశేరు కలిపి త్రాగించుము.

4 నొప్పిచే బాగుగా తన్నుకొను పశువునకు చిరిసెల్లి చెట్టువేరురసముగాని గాడిదగడపాకుపసరుగాని అర్థశేరు, సారాయి 2 డ్రాములు కలపి త్రాగించుము.

5 ఖురాసానివాము 3 తు కలినీరు అర్థశేరు కలిపి త్రాగించవలెను.

6 ఇంగువ 2 తు, గచ్చాకురసము అర్ధశేరు ఉప్పు 3తు కలిపి త్రాగించుము.

7 వెల్లుల్లి పాయలు 4 తు గచ్చాకురసము పావుశేరు వాము 6 తు కలినీరు అర్ధశేరు కలిపి త్రాగించవలెను.

8 ధనియాలరసము అర్ధసేరు ఆముదము అర్ధసేరు కలిపి త్రాగించ వలెను.

9 పొట్టపైన మూడు పర్యాయములు రోకలితో తోమిన తగ్గును.

—♦ కడుపుబ్బు (Tympanites) ♦—

1. కాల్చినమసి 12 తు, సేరు కలినీటిలో కలిపి త్రాగించుము.

2. వేకువజామున వేసిన పక్షులరెట్ట 6 తు, సేరు నీటిలో కలిపి త్రాగించుము.

3. వాముురసము సేరు, ఉప్పుచేరెడు కలిపి త్రాగించుము.

4. దిరిసెనాకుపసరు అర్ధసేరు, ఉప్పుచేరెడు, బియ్యపు కలి అర్ధసేరు కలిపి త్రాగించుము.

5. సైంధవలవణము 4 తు, వస 2 తు, కోష్టు 4 తు, వెఱ్ఱిపుచ్చ చెక్కరసము 6 తు కలిపి త్రొక్కి ఆముదముతో తడిచేసి తినుపించుము.

6. పచ్చినేలవేముఆకుపసరు పావుసేరు, ఉప్పుచేరెడు, కలినీరు అర్ధసేరు కలిపి త్రాగించుము.

7. కారింగువ 2 తు, కరిదూపము 1 తు, గచ్చాకు

రసము పావుసేరు, ఉప్పు 4 తు, కలినీరు అర్ధసేరు కలిపి త్రాగించుము.

8. ఇంగువ 3 తు, వెల్లుల్లిపాయలు 4 తు, మంచిబెల్లం అర్ధసేరు కలిపి త్రాగించుము.

9. ఊరపందిపెంటను నీటిలో కలిపి మూడుగొట్టములు పెట్టుము.

10. నేలవేముపసరులో ఉప్పు, కలినీరు కలిపిపెట్టుము.

—♦ రక్తవిరేచనములు, విరేచనములు ♦—

1 కర్పూరము ½ తు, ఇంగువ 1 తు, సొంటి ½ తు బెల్లము తగినంత కలిపి నూకలజావతో రెండు పర్యాయము లిచ్చిన తగ్గును.

2 కవిరి 1 తు, సీమసున్నము 2½ తు, దాల్చినచెక్క పొడి ½ తు, సొంటి ½ తు కలిపి తినుఆహారముతో రెండువేళల పెట్టిన తగ్గును.

3 కవిరి 1 తు, మాచికాయపొడి 1½ తు, నల్లమందు ¼ తు, సొపు 2½ తు రెండువేళల గంజిలోకలిపి పెట్టవలెను.

4 దాల్చినచెక్కపొడి 1 తు, కవిరి 1 తు, మాచికాయపొడి 1 తు కలిపి తినుఆహారములో కలిపి పెట్టుము.

5 అన్నభేది అర తు, నల్లమందు ¼ తు, కవిరి 1 తు, దాల్చినచెక్కపొడి 1 తు కలిపి నేరుగంజితో కలిపి ఈయవలెను.

6 ఉడుకబెట్టిన నీరుల్లిపాయలు 10 తు, కవిరి 1 తు, నల్లమందు ½ తు కలిపి గంజితో ఈయవలెను.

7 నల్లమందు $\frac{1}{4}$ తు, కవిరి 1 తు, సీమసున్నము $\frac{1}{2}$తు సొంటి 1 తు కలిపి గంజిలో రెండువేళల ఈయవలెను.

8 అవిసెనూనె అర్ధసేరు నల్లమందు $\frac{1}{2}$ తు కలిపి ఈయుము.

9 మారేడు గుజ్జులో కవిరి రెండుమూడుపర్యాయము లీయుము.

—♦ మలబద్ధకము ♦—

1 ముసాంబ్రము $\frac{1}{2}$ తు, నేలవేము 1 తు, ఉప్పు $2\frac{1}{2}$ తు సొంటి $\frac{1}{2}$ తు, బెల్లము తగినంత కలిపి ఈయవలెను.

2 కటకరోహిణి $\frac{3}{4}$ తు ఉప్పు $2\frac{1}{2}$ తు, సొంటి $\frac{1}{4}$ తు, మిరియాలు $\frac{1}{2}$ తు, సారాయి 10 తు, నూకలజావసేరు కలిపి త్రాగించుము.

3 మోదుగవిత్తులు 1 తు, అన్నభేది $\frac{1}{4}$ తు, విషముష్టి గింజలపొడి $\frac{1}{4}$ తు కలిపి తినునాహారములో పెట్టుము.

4 కారప్పుపాలు సేరువంతున రెండు పర్యాయములు త్రాగించుము.

5 ఉప్పు చేరెడు, మోదుగవిత్తులు 1 తు గోరువెచ్చని నీరు సేరు కలిపి త్రాగించవలెను.

—♦ పార్శ్వపువాతము.♦—

1 సొంటి, వస, పసుపును ఆవుపాలతో కలిపి ఒకపక్షము దినములు త్రాగించుము.

2 ఆవాలు, అక్కలకర్ర సమానభాగములు కలిపి అప్పుడప్పుడు నాలుకకు తేనెతో రాయుము.

3 మిరియాలపొడిని నువ్వులనూనెలో చలనము లేసి భాగములకు రాయుము.

4 సొంటి సైంధవలవణమును కలిపి నూరి ముక్కుల లోనికి నస్యము చేయించుము.

—♦ అజీర్తి, శూలలు (Indigestion and Colic) ♦—

1 వెల్లుల్లి, ఆవపిండి, ఉప్పు మజ్జిగలో కలిపి పెట్టవలెను.

2 కారపుపాలు మూడుగొట్టములు పెట్టవలెను.

3 కారము, ఆవపిండి, ఉప్పు కలితో కలిపి మూడుగొట్టములు పెట్టుము.

4 బ్రహ్మజెముడు కాల్చి మసిచేసి కారము, ఆవపిండి కలిపి పెట్టుము.

5 వెల్లుల్లిపాయలు, ఆవాలు, కారము కలిలో కలిపి పెట్టుము.

6 పసుపు వేపాకు కారము సైంధవలవణము కలి కలిపి త్రాగించుము.

7 చింతపండుపులుసు, కారము, ఉప్పు, ఆవపిండి కలిపి పూటకు మూడు గొట్టములు పెట్టుము.

8 కరిదూపము; వాము; ఉప్పు; గచ్చపప్పు; ఆవాలు; కలిలో కలిపి పెట్టుము.

9 కాకరాకుపసరు, ఉప్పు, కారము, కలితో మూడు గొట్టములు పెట్టుము.

10 జిరపాకరసము పిరికాంకారి ఉప్పు కూడ కలిపితో పెట్టుము.

11 పాము, ఆవాలు, కోష్ఠాకము, ఉప్పు, పంచలవణ ములు, ఇంగువ, కలిలో కలిపిపెట్టిన సూలలన్నియు పోవును.

12 నరమూత్రము, తుంగ కేసపిత్తులు, ఉప్పు, హారి కలితో పెట్టుము.

13 మిరపపిత్తులు, వేడినీటిలో కలిపి పెట్టుము.

14 వాకుడుచెట్టు సమూలరసములో పంచలవణములు, వెల్లుల్లి కలిలో కలిపిపెట్టుము.

15 కారము ఉప్పు కలిపిపెట్టుము.

—• బలవర్ధకౌషధములు (Tonics •—

1 విషముష్టి గింజలపొడి అరతు, అన్నభేది 1తు, నేలవేము 1 తు, ఉప్పు 2½ తు కలిపి తినుఆహారములో రెండువేళల పెట్టు చుండిన మిగుల బలము కలిగించును.

2 మునాంబరము అర తు నవానాగరము అర తు సూరే కారము ¼ తు గంధకము అర తు బెల్లము తగినంత కలిపి రెండువేళల ఈయవలెను.

3 శంఖుపాషాణము 2 వడ్లగింజలయెత్తు అన్నభేది ½ తు సోడా ఉప్పు 1 తు సోప్పు 2½ తు కలిపి ఈయవలెను.

4 మహిసాక్షి 1 తు కటుకరోహిణి 1 తు సొంటి 1 తు ఉప్పు 2½ తు కలిపి తినుఆహారములో పెట్టవలెను.

5 లవంగాలు 1 తు సొంటి 1 తు నేలవేము 1½తు సోడాఉప్పు 2 తు కలిపి ఆహారములో ఈయుము.

6 మునగచెక్క పొడి 1 తు సొంటి అర తు ఉప్పు 1½ తు మిరియాలు 1 తు జీలకర్ర 1 తు కలిపి దాణాగా ఈయుము.

7 జిల్లేడు చెక్కపొడి 1 తు విషముష్టి ¼ తు గంధకము ½ తు సూరేకారము 1 తు కలిపి ఈయవలెను.

8 నల్లఉప్పు అర్ధసేరు గంధకము ½ సేరుసొంటిపొడి అర్ధసేరు నేలవేము అర్ధసేరు కర్పూరము పావుసేరు ఆవాల పొడి అర్ధసేరు మెంతులుపొడి అర్ధసేరు పసుపు అర్ధసేరు కలిపి పొడి చేసి యుంచుకొని ఉదయ సాయంకాలములందు అర్ధచటాకు వంతున యిచ్చిన మంచిది.

9 సోపు 2½ తు సొంటి 1½ తు నేలవేము 1½ తు బెల్లముతగినంత కలిపి ఈయుము.

10 చిత్రమూలము ½ తు వేపచెక్క 1 తు జిల్లేడు వేరు ½ తు కారుమునగ ½ తు నేలవేము ¾ తు వాటిని మెత్తగానూరి సేరు మజ్జిగలో కలిపి దినమునకొకసారి వారము దినములు త్రాగించుము.

11 దుక్కిదున్ను పశువు చిక్కి నల్లకప్పువేసినయెడల తెలికపిండి అరవీసె వరిఅన్నము సోలెడు కలిపి దినమున కొక పర్యాయము వంతున 15 దినములు పెట్టుము. యీ మోతాదు కంటె ఎక్కువ పెట్టిన వగర్పు పుట్టును.

12 ఉలవలుగాని సెనగలుగాని ఉదయమున నానవేసి సాయంత్రము వడవోసి జల్లిబుట్టలోవేసి మరునాటి సాయంకాలమునకు మొక్క మొలిచిన తర్వాత కొద్దిగా దంచి వాటిలో 1 తు ఉప్పు పదిగింజలు చిట్టాముదపుపప్పు కలిపి ప్రతిదినము సాయంకాలము 25 దినములు పెట్టిన పశువు బాగుపడును.

13 నిక్కాకవలన యెంతఆహారము పెట్టినను బలియక బక్కచిక్కి యుండు పశువులకు ప్రతిదినము మానెడు పెసర పప్పు నానబోసి మరునటిదినము తీసి . తు ఉప్పు కలిపి సాయంకాలపు పూట 40 దినములు పెట్టిన బాగుగా బలియును.

14 వాతశరీరము కలిగి నడువకను బలిసినదిగను, డొక్కలుదించుకొని ఎల్లప్పుడు కన్నులవెంట నీరుగార్చుచు కాళ్లు పట్టివేయు ఎద్దులకు కల్లుబెల్లం వీసెడు మంచినువ్వులనూనె ½ వీసెడుకలిపి ఆత యెద్దులకు ప్రదయము 10 గంటలకు పెట్టవలెను. యీరీతిగా అయిదు వారములు పెట్టుచు పిల్లిపెసర తాండంగి మినపకాడ ప్రత్తివిత్తులు మొదలగునవి నిరాటంకముగా పెట్టవచును.

15 అంతనిక్కాకఅంతవాతము లేకుండనుండు పశువు నకు నిక్కాకవస్తువు లుపయోగించినప్పుడు నీరు మేత ఎక్కువగా సేవించుచు, తెల్లవారునప్పటికి కొద్దిపముగలదిగా నుండి విస్తృతతోనుండును. అప్పుడు యిత్తడికాగునకు కళాయి వేయించి అందులో మెట్టతామిడలు వేయించి అందులో మెట్టతామెదలు ఒకకొరన కల్లుబెల్లం 1½ మణుగు. మంచినూనె 1½ మణుగు వేసికలిపి ఒకవారము నిలువయుంచి ప్రతిదినము అరవీసె పరిమాణమువంతున పైనచెప్పిన లక్షణములుగల ఎద్దునకు పెట్టినయెడల బాగుగా బలియును.

16 రత్నపురిగుగ్గిలము వీసెడు మంచినూనె వీసెడు తాటిబెల్లం వీసెడు గవ్వసాంబ్రాణి వీసెడు తెచ్చి ముందు నూనెలో గుగ్గిలపుపొడి కొద్దికొద్దిగా కలుపుచుండవలెను. లేని

మొదల గడ్డకట్టును. అందులో తాటిబెల్లము కలిపి తరువాత సాంబ్రాణి కలిపి డబ్బాలో వారముదినము లుంచి తదుపరి వారముదినములు ఈ మందును జత యెద్దులకు పెట్టవలెను. పై మందులో శేరుగాని అర్ధశేరుగాని మినపపిండి కలిపిపెట్టిన మిగులమంచిది.

గుజ్జపుమసాలా

శొంటి	బిడాలవణము
పిప్పళ్ళు	ఇండుపకాయలు
మిరియాలు	కన్నెకోమలి
వస	మానుపసుపు
మోదుగమాడలు	యాలకులు
దాల్చినచెక్క	జాజికాయ
సునాముఖి	మారేడుకాయ
లవంగాలు	మరాటిమొగ్గలు
దుంపరాష్ట్రము	కరక్కాయపువ్వు
ఓమము	గాడిదగడపాకు
కురంజిఓమము	నల్లజీలకర్ర
కురాసానివాము	మోడి
గారకాయ	అక్కలకర్ర
కరక్కాయబెరడు	సుగంధపాల
తాడికాయలు	ఆకుపత్రి
ఉసిరికపప్పు	తాళిసపత్రి
సైంధవలవణము	కటకరోహిణి
సౌవర్చలవణము	కన్నెబూరుగు

ఈపైవస్తువులను ఒక్కొకటి తులము చొప్పున చేర్చి పొడిజేసి అందులో పాతబెల్లము పదులము, నీరువాయునూనె తవ్వెడు, కలిపి దంచి ప్రాణికి చిన్న వెలగకాయంత పెట్టిన దీర్ఘవాతములు హరించును. పశువులకు ఈ మహౌషధము అవసరమున్నప్పుడు అనగా ఎక్కువ ప్రమాదకరమైన దీర్ఘవ్యాధులకు మాత్రమే వాడవలెను.

కడుపులోని వాయువును పోగొట్టునవి

1 సోపు 2 తు ఏలకులు 2 తు జీలకర్ర 1¼ తు సొంటి 1½ తు కలిపి తినుఆహారములో కలిపి పెట్టుము.

2 ఇంగువ 2 తు కర్పూరతైలము ½ తు అవిశనూనె అర్ధసేరు కలిపి త్రాగించుము.

3 సారాయి 10 తు ఉప్పు 10 తు ఇంగువ 1 తు సోపు వెచ్చని నీరు సేరున్నర కలిపి త్రాగించుము.

4 ఏలకులు 2 తు లవంగాలు [illegible] తు సొంటి 1½ తు సోపు 1 తు జీలకర్ర 1½ తు కలిపి దాణాలో పెట్టుము.

5 దాల్చినచెక్క పొడి 1 తు సొంటి 1½ తు మిరియాలు 1 తు సోపు 1 తు తినుదాణాలో కలిపి పెట్టుము.

6 సేరు కొబ్బరినూనె త్రాగించుము.

7 దనియాలు 4½ తు సోపు 1½ తు జీలకర్ర 1 తు సొంటి 1 తు వాము గిద్దెడు కలిపి తినుఆహారములో కలిపి పెట్టుము.

8 మెంతులు 3 తు మిరియాలు 1½ తు ఆవాలు 1 తు పసుపు 1 తు ఉప్పు గిద్దెడు కలిపి పెట్టుము.

9 వెల్లుల్లి 4 తు ఇంగువ 1½ తు ఉప్పు 2½ తు సొంటి 1 తు బెల్లపునీటితో కలిపి పెట్టుము.

10 పిప్పళ్లు 1 తు సొంటి 1 తు పసుపు 1½ తు లవంగాలు ½ తు ఉప్పు 2½ తు కలిపి పెట్టుము.

—♦ ఉద్దీపనౌషధములు ♦—

1. నాటుసారాయి 10 తు సొంటిపొడి 1 తు నల్లమిరియాలపొడి ¾ తు ఒక శేరుజావలో కలిపి త్రాగించవలెను.

2. అన్నభేది 1 తు ఉప్పు రెండున్నర తు పొడిగాచేసి ప్రతిపూట తినిపించవలెను.

—♦ ఉపశాంతికరములు ♦—

1. గంజాయిపత్రి 1 తు ఇంగువ 1 తు నాటుసారాయి 10 తు సేరున్నరనీటిలో కలిపి త్రాగించవలెను.

2. కర్పూరతైలము రెండున్నర తు సీమఅవిసెనూనె 10 చటాకులు కలిపి త్రాగించవలెను.

—♦ మూత్రరోగములు ♦—

1 నీరుల్లిపాయల రసమును నీరు మరుకునకు యిచ్చిన తగ్గును.

2 సూర్యక్షారమును నీటిలో కలిపియిచ్చిన నీరుచురుకు తగ్గును.

3 పెద్దపల్లేరు సమూలరసమును యిచ్చిన మూత్రకోశములోని నొప్పి, మంట, వేడి, శుక్లనష్టము తగ్గును.

4 శిలాజిత్తు భస్మమును తేనెతో కలిపియిచ్చిన శిలా మేహావాతము తగ్గును.

5 ధనియాలచూర్ణమునుగాని పచ్చికొత్తిమీర ఆకును గాని యిచ్చిన మూత్రమువెంట ఇంద్రియము పడుదానిని కట్టించును.

6 గోరింటాకురసములో సీసుకలిపి యిచ్చిన శుక్ల నష్టము తగ్గును.

7 మంచిగంధమును లోపలికిచ్చిన వీర్యనష్టముతగ్గును.

8 గజ్జేరాకుల రసమును పాలతో కలిపి త్రాగించుము.

—♦ దగ్గు (Cough) ♦—

1 నేలవేము కలిసీటిలో కలిపి ఉదయసాయంకాలము లందు పెట్టుము.

2 వెంపలివేళ్లరసము కలితో కలిపి ముక్కురంధ్రము లలో పోయుము.

3 తెలికపిండిని మోదుగపేరు కలితో కలిపి పెట్టుము.

4 నేలవేముఆకులు, దుష్టపాకులు, వెంపలి, చిట్టి గారవేళ్లు సమానభాగములు చూర్ణముచేసి నూనెతోవండి పెట్టుము.

5 సొంటి పిప్పళ్లు మిరియాలు సమానభాగములు తీసికొని కలితోపెట్టిన దగ్గు వగర్పు కట్టును.

6 దిరిసెనాకుపసరు, తెల్లవావిలాకు పసరు, కలిపి ప్రతిదినము పెట్టుచుండిన సొమెడల తగ్గును.

7 దిరిసెనాకుపసరు, నరమూత్రము, పసుపు, నీల్లేరు రసము కలిపి వరుసగ పెట్టిన తగ్గును.

8 చేగొణిశాకుపసరు, పసుపు, పందిరక్తము కలిపి పెట్టుము.

9 వెలిగారము కల్లు పందిరక్తము మిరియాలు శామంచాకుపసరు పసుపు సమానభాగములు కలిపి వారము దినములు పెట్టిన తగ్గును.

10 జొన్నపిండి కల్లు నరమూత్రము పసుపు పిప్పలి మిరియాలు కలిపి పూట కొకగొట్టమువంతున పెట్టిన తగ్గును.

11 వెలగాకురసము నూనె పసుపు కలిపి పూట కొక గొట్టము పెట్టవలెను.

12 నేలవేము కటకరోహిణి నీలివెంపలివేళ్లు జిల్లేడు పువ్వులు పిప్పళ్ళు ఉమ్మెత్తవేళ్లు తాటిబెల్లపుసారములో కలిపి పెట్టుము.

13 ఉలవపప్పులగము తాటిబెల్లము ఊరపందిరక్తము కలిపి పెట్టవలెను.

14 పల్లేరుకాయలరసములో పందిరక్తము కలిపిపెట్ట వలెను.

16 నీరుల్లిపాయలరసము అర్ధశేరు, మజ్జిగ అర్ధసేరు కలిపి త్రాగించుము.

17 రావిచెక్కరసము అర్ధశేరు, పచ్చిపాలు అర్ధసేరు కలిపి నాలుగు దినములు త్రాగించుము.

18 తెలికపిండి అరవీసె, ఆవుపాలు అర్ధశేరు, గంజి అర్ధసేరు కలిపి త్రాగించవలయును.

19 ప్రత్తికాయలు గుప్పెడు ఆవుపాలతో నూరి త్రాగించుము.

20 మూరొక్కండాకు పసరు ఒక్కొక్క ముక్కురంధ్రములో 10 చుక్కలు పిండుము.

—♦ దగ్గు, జలుబు (Bronchitis) ♦—

1 ఇంగువ 6 తు అల్లము 2 తు కలిపి నూరి తినుపించవలెను.

2 నీరుల్లిపాయలు దాహము పెట్టినట్లుగా తినుపించుము.

3 అడ్డసరపాకు రసముతో తేనెకలిపి నాకించుము.

4 ఇంగువ ½ తు సవానాగరము ½ తు కర్పూరము ½ తు యష్టిమధుకము ¼ తు బెల్లము తగినంత కలిపి నాకించవలెను.

5 కర్పూరము, యష్టిమధుకము ½ తు ఇంగువ 1 తు తేనె తగినంత కలిపి అప్పుడప్పుడు నాలుకకు నాకించవలెను.

6 కృష్ణతులసిఆకులు అరగుప్పెడు, మిరియాలు ½ తు, శొంటి ½ తు తమలపాకులు 6 కలిపి నూరి తేనెతో నాకించుము.

7 పిప్పళ్లు, యష్టిమధుకము, దాల్చినచెక్కపొడి తగినంత తేనెతో కలిపి త్రాగించవలెను.

8 నీరుల్లిపాయలరసము మజ్జిగలో కలిపి త్రాగించుము.

9 కస్తూరి, పిప్పళ్లు, నవాసాగరము తీసికొని తగినంత తేనెతో కలిపి నాకించవలెను.

10 ముద్దకర్పూరమును మంచిబెల్లముతో కలిపి నాకించవలెను.

—• వగర్పు (Hard breathing) •—

1 వస, సొంటి, పిప్పళ్లు, పసుపు, మిరియాలు ఒక్కొక్కటి పావుతులమువంతున నూరి ముక్కు రంధ్రములలోనికి నస్యము చేయించుము.

2 అడ్డసరపాకురసము మానెడు, సొంటి 8 తు, పసుపు 3 తు, మిరియాలు 4 తు కలిపి నూరి నాలుగుదినములు త్రాగించుము.

3 కలినీరు పావుశేరు, వెంపలిఆకురసము 3 తు కలిపి ముక్కు రంధ్రములలో పోయుము.

4 మోదుగాకుపసరు అర్ధశేరు, తెలికపిండి నవాశేరు కలిపి త్రాగించుము.

5 పచ్చినేలవేముఆకుపసరు పావుశేరు, వెదురాకు గుప్పెడు, కలినీరు అర్ధసేరు కలిపి త్రాగించుము.

6 మోదుగపువ్వు 2 తు నీరుల్లిపాయలరసము పావుశేరు, మజ్జిగ అర్ధశేరుకలిపి త్రాగించుము.

7 తెలికపిండి నవాశేరు, జొన్నకలి అర్ధశేరు, మోదుగపువ్వు 1 తు కలిపి త్రాగించుము.

8 దిరిసెనాకుపసరు పావుశేరు కల్లుబెల్లం 8 తు కలినీరు అర్ధశేరు కలిపి త్రాగించుము.

9 దుష్టుపాకు గుప్పెడు, దిరిసెనాకులు గుప్పెడు, పసుపు ½ తు నల్లేరు 3 తు కలిసేరు అర్ధశేరు కలిపి త్రాగించుము.

10 నేగుర్తాకుపసరు అర్ధశేరు, పందిరక్తము పావుసేరు కలిపి త్రాగించుము.

11 కామంచిఆకుపసరు పావుసేరు, పందిరక్తము పావుసేరు, కల్లు అర్ధశేరు, వెలిగారము 1 తు కలిపి వారము దినములు పెట్టవలెను.

12 గచ్చపప్పుపొడిని చెవులలో వేసిన తగ్గును.

13 దుష్టువాకు పసుపు ఆముదము కలిపి వండిపెట్టిన తగ్గును.

14 అడ్డసరపాకు సొంటి కషాయముగా కాచి పూటకొకగొట్టము వంతున పట్టిన తగ్గును.

15 పెద్దమాానుచెక్కరసములో తగినంత మిరియాల పొడి కలిపి పెట్టిన తగ్గును.

— జ్వరమును తగ్గించునవి (Febrifuges) —

1 వసపొడి 2 ½ తు నేలవేము కషాయము 2½ తు వేడిసేరు సేరున్నర కలిపి త్రాగించుము.

2 నవాసాగరము 1 ½ తు ఉప్పు 10 తులములు, నీరు సేరు కలిపి త్రాగించుము.

3 గచ్చపప్పు 1 తు మిరియాలు 1తు లవంగాలు ½ తు కలిపి తినుఆహారములో పెట్టుము.

4 నేలవేము 1 తు సూర్యక్షారము ½ తు గచ్చపప్పు 1 తు మిరియాలు 1 తు తినుఆహారములో కలిపిపెట్టుము.

5 తిప్పతీగెరసము 2½ తు నేలవేమురసము 2½ తు శొంఠి 1 తు వేడినీరు సేరు కలిపి త్రాగించవలెను.

6 వేపచెక్కరసము 2½ తు దాల్చినచెక్క 1 తు లవంగాలు ½ తు నీరు సేరు కలిపి త్రాగించవలెను.

7 సూరేకారము ½ తు కర్పూరము ½ తు నవాసాగరము ½ తు సారాయి 10 తు వేడినీరు సేరు కలిపి త్రాగించుము.

8 చింతపండుపులుసు అర్ధసేరు నీరుసేరు కలిపి త్రాగించవలెను.

9 కర్పూరము 1 తు నవాసాగరము 1 తు నేలవేము 2 తు శొంఠి 2 తు సోపు 2 తు సేరు నీటిలో కలిపి త్రాగించవలెను.

ఆకలిని కలుగజేయునవి (To increase appetite)

1 అల్లము మంచి బెల్లము కలిపి తొక్కి పెట్టుము.

2 వాముర‌సము అర్ధసేరు శొంఠి 1 తు మిరియాలు ½ తు కలినీరు సేరు కలిపి త్రాగించవలెను.

3 జిల్లేడుమొగ్గలపొడి ¼ తు వాముపొడి 1 తు మిరియాలపొడి ½ తు కలిపి తినుఆహారములో పెట్టుము.

4 విషముష్టి పొడి ¼ తు ఇంగువ ½ తు నేలవేము 1 తు అన్నభేది 1 తు తినుఆహారములో కలిపి పెట్టుము.

5 నీరుల్లిపాయలరసము మజ్జిగలో కలిపి పెట్టుము.

6 వాము ఉప్పును గుంటకలగరాకురసములో కలిపి యిచ్చిన ఆకలిని పుట్టించును.

—♦ నులిపురుగులు చంపుట (Internal worm-killers) ♦—

1 దుష్టపాకురసము పావసేరు త్రాగించుము.
2 గాడిదగడపాకురసము పావసేరు త్రాగించుము.
3 కుప్పింటాకులో వుప్పుకలిపి పెట్టుము.
4 అరటివేళ్లరసము లోపలికి త్రాగించుము.
5 వేపాకుపసరులో కొద్దిగా ఉప్పుకలిపి పెట్టుము.

—♦ తెలియనిరోగములకు చికిత్సలు ♦—

1 నరమూత్రము అర్ధసేరు, మోదుగపువ్వు 2 తు కలి నీరు అర్ధసేరుకలిపి మూడుదినములు త్రాగించుము.

2 ఎలుగుబంటి రక్తము ½ తు కలినీరు అర్ధసేరు కలిపి త్రాగించుము.

3 నీరుల్లిపాయలు సవాసేరు, కోడిపెంట 2 తు ఉప్పు చేరెడు నువ్వులనూనె అర్ధసేరు కలిపి త్రాగించుము.

4 కొత్తకుంకుడుకాయలు 3, గొఱ్ఱెచర్మము 3 తు నేలవాము 4 తు సేరు నీటిలోకలిపి త్రాగించుము.

5 చెకోణితాకుపసరు అర్ధసేరు, పసుపు 1 తు నువ్వుల నూనె అర్ధసేరు కలిపి త్రాగించుము.

6 తెలికపిండి అరవీసె, మోదుగపువ్వు 3 తు కలినీరు అర్ధసేరు కలిపి పెట్టుము.

7 మేకమూత్రము అర్ధసేరు, పసుపు 1 తు దిరిసెనాకు పసరు అర్ధసేరు, సొంటి 1 తు కలిపి త్రాగించుము.

8 నల్లఉప్పివేరు 3 తు మోదుగపువ్వు 3 తు పసుపు 1 తు కొర్రగంజి సేరు కలిపి త్రాగించుము.

9 సైంధవలవణము 1 తు వాముురసము పావుసేరు, మోదుగపువ్వు 2 తు నరమూత్రము అర్ధసేరు కలిపి త్రాగించుము.

10 నువ్వుపిండి సేరు, మోదుగపువ్వు సేరు, కొర్రగంజి లోగాని, కలితోగాని కలిపిపెట్టవలెను.

11 కారుమునగవేరు, కామంచి, జొన్నకలి, కలిపి పెట్టిన తగ్గును.

—• రొమ్ముసొప్పి (పట్టు) •—

1 తెలకపిండి సవాసేరు పాలు అర్ధసేరు కలిపి పదిదినములు త్రాగించుము.

2 వరిపిండి సవాసేరు ఉలవపిండి అరశేరు తాటిబెల్లము 1 వీ కలిపి త్రొక్కి నిమ్మకాయంతఉండలుచేసి దినమునకు నాలుగుపెట్టుము.

3 మంచినడివయస్సులోనున్న అనగా మొదటి సారి గుడ్లకొరకు పెట్టిన పెట్టనొకటి, దాల్చినచెక్క 5 తు ఏలకాయలు 2 తు లవంగాలు 2 తు దుంపపసుపు కొమ్ములు 5 తు ధనియాలు పావుసేరు అల్లము 5 తు వాము సోలెడు, నువ్వులనూనె అరవీసె తెచ్చి సదరు వస్తువులన్నియు మెత్తగా కొట్టవలెను. కోడి బొచ్చుతీసి కాల్చి కాళ్లభాగములు తీసివేసి

మిగిలినది రోటిలోవేసి మెత్తగా త్రొక్కి పిముకలు తీసి అందులో పైచూర్ణమును నూనెలో కలిపి మెత్తగా దంచి ముద్దలుచేసి సాయంకాలము పెట్టవలెను. ఈ మందు పెట్టిన తరువాత ఆరాత్రి నీరు పెట్టరాదు-ఇట్లుచేసిన సమస్త వాతరోగములు హరించును. (అనుభవము)

4 ఉసుమును తెచ్చి రోటిలోవేసి దంచి అందులో తెలికపిండి సవాసేరు శొంటి 3 తు పిప్పలి 4 తు మిరియాలు 3 తు కలిపి దంచి కోడిగుడ్డంత ఉండలుచేసి పెట్టుము.

5 తక్కెడువేరుపట్టు 2 గుప్పెళ్లు జిల్లేడిపువ్వులు గుప్పెడు కల్లుబెల్లం 1 వీసె కలిపి త్రొక్కి నిమ్మకాయంత ఉండలుచేసి పెట్టుము.

6 కోడిగ్రుడ్లు, చేగోణితాకు, వాము, తాటిబెల్లము, మిరియాలు ఆముదము కలిపి మూడు ప్రాటల నిమ్మకాయంత పెట్టుము.

7 కొర్రపిండి ఉలవపిండి బెల్లము కలిపి పెట్టిన తగ్గును.

8 నువ్వుపిండి, తాటిబెల్లము, ఉలవపిండి, కోడిపెట్ట, కొర్రివ్వ సమానభాగములు రోటవేసిదంచి కోడిగుడ్డంత రెండు వేళల పెట్టుచుండవలెను.

9 ఉప్పిచెక్క, పసుపు, ఉలవపిండి కలిపిపెట్టిన తగ్గును.

10 తాటిబెల్లము, జిల్లేడుపట్ట కలిపి దంచిపెట్టినతగ్గును.

11 పందినెత్తురు అప్పుడప్పుడు పుచ్చుచుండుము.

12 తాటిబెల్లము, పిప్పలిమోడి, మిరియాలు, చిత్రమూలము, కొర్రలు కలిపి దంచి ఉండలు చేసిపెట్టవలెను.

13 గలిజేరువేళ్లు, తాటిబెల్లము, పాపురము నోటను వేసి తొక్కి కొక్కిరుగ్గడంత పెట్టవలెను.

14 మేకవెన్నను గురువిందాకుపసరుతో కలిపి రొమ్ముస్నకు మర్దనచేయుము.

15 గేదెపేడ, పసుపు, బ్రహ్మజెముడుపాలతో కలిపి రొమ్ముసకు పట్టించవలెను.

—• అజ్జుపట్టు •—

1 పశువు ముక్కుకొనమండి తోకచివరవరకు తాడు తోకొలిచి ఆతాడును చెరిసగముచేసి ఆసగముతో దాని ముక్కుకొనమండి కొలువగా నది ముగిసెడిచోటునకు వాత వేసిన తగ్గును.

2 దొండాకుపసరు వెన్నతోకలిపి అరుగ్రభాగమునకు మర్దనచేసి తవుడు వేయించి కాపులు కాయుము.

3 పందిచమురు అప్పుడప్పుడు రుద్దుచుండుము.

4 ఆముదముతో దుష్టుపాకుపసరు కలిపి రుద్దవలెను.

5 చేకొణితాకురసముతో ఆముదము కలిపి వెన్ను భాగమునకు రుద్దవలెను.

6 ఆరంభములో వెన్నుభాగమును వెన్నతోరుద్ది, చిన్నఉల్లిపాయలు, జిల్లేడాకులు పొట్లములుకట్టి ఆముదములో ముంచి కాకచేసి వెన్నుబాగమునకు కాపులుతీయవలెను.

7 ఒక చెట్టునకుగట్టి మెడనులాగి కాలితో వెన్నుపై రుద్దుచు ఆముదము వ్రాయుము.

—• చెవిరోగములు (Ear diseases) •—

1 నిమ్మకాయరసము 2 తులములు, గవ్వసున్నము ½ తులము కలిపి చెవిలో పోయుము.

